సేటి దినపత్రిక

# సూర్య

ఆదివారం26
నవంబర్ 2023
పేజీలు 8

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు


# ప్రజలు మమ్మల్ని బండ బూతులు తిడుతుంటే

- కార్పొరేటర్లుగా ఎందుకు ఉన్నామో.. రాజీనామా చేయాలనిపిస్తుంది
- అంకణం 7 లక్షల స్థలాన్ని.. 90 వేలకు కట్ట పెడతారా..!?
- స్టోర్‌లో అక్రమాలను బయట పెట్టమంటావా..!!
- టిడ్కో గృహాల వద్ద పారిశుద్ధ్యం పట్టించుకోరా
- లాయర్లకు గౌరవ వేతనం ఎందుకు పెంచాలి..!
- అధికారుల పై నిప్పులు కక్కిన కౌన్సిల్ సభ్యులు

నెల్లూరు, మేజర్ న్యూస్ : ప్రజలు మమ్మల్ని బండ బూతులు తిడుతున్నారు.. ఒక్కొక్కసారి అనిపిస్తోంది.. కార్పొరేటర్ గా ఎందుకు ఉన్నా మో.. అర్థం కాక.. రాజీనామా చేయాలనిపిస్తోంది.. ఇంత దారుణమైన పాలన ఎన్నడూ చూడలేదు.. డివిజన్ లలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉంది.. చెత్త ఎత్తే వాడే లేడు.. ఎవరికి చెప్పుకోవాలో . స్పందించే వారెవరు.. దోమలతో ప్రజలు అల్లాడుతున్నారు.. కనీసం కాలవల్లో పూడికతీత పనులు కూడా చేయడం లేదు .. ఒక్కరోజైనా దోమల మందు కొట్టారా.. ఆయిల్ బాల్స్ వేశారా.. ఇక్కడ కూర్చున్న వాళ్లకి ఏమి అర్థమవుతుందమ్మా.. డివిజన్లో తిరిగే మా పరిస్థితి ఎవరికి చెప్పుకోవాలో తేల్చండి అంటూ.. పలువురు కార్పొరేటర్లు అధికారులపై నిప్పులు చెరిగారు. నగరపాలక సంస్థ మేయర్ పొట్లూరి స్రవంతి అధ్యక్షతన శనివారం కార్పొరేషన్ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశం నిర్వహించారు.









ఈ సమావేశం ఆధ్యాంతం వాడి వేడిగా జరిగింది. స్వపక్షంలో విపక్షం లా కార్పొరేటర్ ల వ్యవహార తీరు ఆశ్చర్యానికి గురి చేసింది. అధికార పార్టీకి చెందిన కౌన్సిల్ సభ్యులు తమ గలాన్ని విప్పారు. ముందుగా సమావేశాన్ని ప్రారంభించిన మేయర్ అజెండాలోని అంశాలను చదివి వినిపించాలని సెక్రెటరీ ని ఆదేశించారు. దీంతో అజెండాలోని అంశాలు ప్రస్తావిస్తున్న నేపథ్యంలో కార్పొరేటర్ కర్తం ప్రతాప్ రెడ్డి అధికారుల తీరును ఎండగట్టే ప్రయత్నం చేశారు.. పలుమార్లు మేయర్ కూర్చోమని చెప్పిన ఆయన వినలేదు. నా ప్రశ్నలకు సమాధానం చెప్పాలని భీష్మించారు. ఇంతలో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ జోక్యం చేసుకొని ప్రతాప్ రెడ్డి ప్రశ్నలను సమర్థించారు. సమావేశాన్ని ఆలస్యంగా నిర్వహించడానికి ఆయన తప్పు పట్టారు. పార్లమెంట్, అసెంబ్లీ సమావేశాలు అన్న సంవత్సరానికి మూడు నాలుగు సార్లు నిర్వహిస్తున్నారు.. ఇదేమిటో గాని.. కౌన్సిల్ సమావేశాన్ని సక్రమంగా నిర్వహించు కోకపోవడాన్ని రూప్ పట్టారు.

**- స్టోర్‌లో అక్రమాలను బయట పెట్టమంటారా..!**

నగరపాలక సంస్థ స్టోర్ వ్యవహారం కౌన్సిల్ సమావేశంలో దుమారం రేపింది. స్టోర్‌కు ఇన్చార్జిగా

మిగతా 2లో

# ఈ నెల 27 నుంచి "ఆడుదాం ఆంధ్రా" రిజిస్ట్రేషన్ ప్రక్రియ

**- కమిషనర్ వికాస్ మర్మత్, ఐ.ఏ.యస్.,,**




నెల్లూరు, మేజర్ న్యూస్ : స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా డిసెంబరు నెలలో నిర్వహించనున్న "ఆడుదాం ఆంధ్రా" టోర్నమెంట్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను నవంబర్ 27 వ తేదీ నుంచి ప్రారంభిస్తున్నట్లు కమిషనర్ వికాస్ మర్మత్ తెలియజేసారు. క్రీడల నిర్వహణ విభాగంతో కార్పొరేషన్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ విభాగంలో జూమ్ మీటింగ్ శనివారం నిర్వహించి జిల్లా అధికారులకు కమిషనర్ తగు సూచనలను ఇచ్చారు.డుదాం ఆంధ్రా టోర్నీ ని డిసెంబరు 15 నుంచి జనవరి 26 వ తేదీ వరకు నిర్వహించనున్నామని ప్రకటించారు. గ్రామ/వార్డు సచివాలయాల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు క్రికెట్, బ్యాడ్మింటన్, వాలీ బాల్, కబడ్డీ, ఖోఖో క్రీడలను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని ఆదేశించారు. కింది స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నాకౌట్ పద్ధతిలో క్రీడలను నిర్వహించనున్నామని కమిషనర్ వివరించారు.జిల్లా కలెక్టర్ హరినారాయణన్ ఆదేశాల మేరకు జాయింట్ కలెక్టర్ మరియు నోడల్ అధికారి కూర్మానాథ్ నేతృత్వంలో నెల్లూరు జిల్లా పరిధిలో నిర్వహించనున్న టోర్నమెంటు నిర్వహణకు అవసరమైన మైదానాల ఎంపిక, కోచ్ లు, వ్యాయామ ఉపాధ్యాయుల ఎంపిక, క్రీడా సామాగ్రి పంపిణీ, క్రీడాకారులకు వసతి, భోజనం,

మిగతా 2లో

# ఫలించిన ఎమ్మెల్యే మేకపాటి స్వప్నం

**- ఐటిఐ కాలేజి భవనాల నిర్మాణంకు అనుమతి**

**- ఏడిఎఫ్ సహకారంతో నిర్మాణం**

ఆత్మకూరు,మేజర్‌న్యూస్: విద్యాధికుడు, ప్రముఖ రాజకీయ కుటుంబనేపధ్యం కలిగిన యువనేత, ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి, ప్రధానంగా యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు, విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంచేందుకు విశేషంగా ప్రయత్నిస్తున్నారు. తాజాగా ఆయన ప్రయత్నంలో భాగంగా నియోజకవర్గంలోని మండలకేంద్రమైన సంగంలో ఐటిఐ కాలేజికి భవనాలను సమకూర్చాలన్న తలంపుకు అనుమతి లభించింది. ఆయన స్వతహాగా ఏర్పాటుచేసిన



మిగతా 2లో

# ఫలించిన ఎమ్మెల్యే మేకపాటి స్వప్నం

ఆత్మకూరు డెవలప్‌మెంట్ ఫోరమ్ సహకారంతో ఐటిఐ కాలేజి భవనాలను నిర్మించనున్నారు. యువతకు సాంకేతిక విద్య అందించాలన్న ఆయన కల సాకారమైంది. ఆత్మకూరు, ఏఎస్‌పేటల్లో ఐటిఐ కాలేజిలున్నాయి. సంగంలో ఐటిఐ కాలేజి నిర్మాణానికి అనుమతులు లభించడంతో యువత నైపుణ్యాభివృద్ధివైపు దృష్టి సారించే అవకాశం ఏర్పడి ఉద్యోగావకాశాలకు మార్గం సుగమమైంది. విక్రమ్‌రెడ్డి తలవనితలంనుగా తన అన్న మంత్రి మేకపాటి గౌతంరెడ్డి ఆకస్మిక మృతితో రాజకీయాల్లోకి ప్రవేశించిన విక్రమ్‌రెడ్డి ఆయన ఇక్కడ ఉప ఎన్నికల్లో పోటీచేసి అఖండ మెజారిటీతో విజయం సాధించి ఎమ్మెల్యే అయ్యారు. ఆయన విజయం సాధించిననాటినుండే నియోజకవర్గంను పూర్తిగా అధ్యయనం చేయడం, సమస్యలు తెలుసుకోవడం, యువతలో ఉద్యోగావకాశాలు పెంచడం, విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంచడం లక్ష్యంగా పట్టుదలగా కొనసాగుతున్నారు. అటు ప్రభుత్వం ద్వారా అభివృద్ధి, సంక్షేమం అమలుచేయడంతోపాటు తన లక్ష్యాల సాధనకుగాను తన అన్న గౌతంరెడ్డి పేరుతో ఎంజిఆర్‌ట్రస్ట్‌ను ఏర్పాటు చేశారు. దేశవిదేశాల్లో ఉండే ఆత్మకూరీయుల సహకారం పొందేలా ఆత్మకూరు డెవలప్‌మెంట్‌ఫోరమ్ ఏర్పాటు చేశారు. ఇప్పటికే ఆత్మకూరులో ఈసంస్థల ద్వారా 4.5కోట్ల రూపాయలతో అధునాతన బస్టాండును నిర్మించారు. సంగంలో ఐటిఐ కాలేజి ఉండగా భవనవసతిలేక ఇబ్బందిగా ఉందన్న విషయాన్ని ప్రజలు ఆయన దృష్టికి తీసుకెళ్ళగా తన సోదరుడు గౌతంరెడ్డి గతంలో చేసిన ప్రతిపాదనలను తెరపైకి తెచ్చిన విక్రమ్‌రెడ్డి ఆత్మకూరు డెవలప్‌మెంట్‌ఫోరమ్ ద్వారా జిఆర్‌ఎన్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ ఆధ్వర్యంలో భవనాలను నిర్మించేందుకు ప్రతిపాదించారు. ఆమండల ప్రజల అభ్యర్థన మేరకు కాలేజి భవనాలకు గంటా రమణయ్యనాయుడు పేరును పెట్టేలా విక్రమ్‌రెడ్డి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళారు. కళాశాల భవనాల నిర్మాణానికి, గంటారమణయ్యనాయుడు పేరు పెట్టేందుకు అనుమతులు లభించాయి. త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభించేలా ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి యోచిస్తున్నారు. ఐటిఐ కాలేజి భవనాల నిర్మాణానికి అనుమతులు సాధించిన ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డికి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# పార్కు వివాదంకు మోక్షం ఎన్నటికో

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పట్టణంలోని ఎల్‌ఆర్‌పల్లిలో వివిద ప్రభుత్వ కార్యాలయాల మద్యనున్న ఎస్‌ఎంకె పార్క్ స్థల వివాదం ముక్కోణం మద్య ఎడతెగడం లేదు. నాలుగేళ్ళుగా ఈ పార్కును అభివృద్ధి చేయాలని మున్సిపాలకులు భావించి కౌన్సిల్‌లో కూడా చర్చించినా ఫలితం లేకపోయింది. ఈపార్కులో చెట్లు పెద్దగా పెరిగి అడవిని తలపిస్తోంది. కోర్టు, పోలీస్‌స్టేషన్, తహశిల్దారు కార్యాలయం ,వ్యవసాయ కార్యాలయం తదితరాల మద్య ఈపార్కు ఉండగా చెట్లు పెరిగి ఇబ్బందికరంగా ఉండగా వాటిని తొలగించే పరిస్థితి కూడా లేదు.దాదాపు 70సంవత్సరాల క్రితం తహశిల్దారు కార్యాలయం ముందుభాగాన ఖాళీ స్థలం ఉండగా ప్రవేటు బస్సుల యజమాని సౌదాగర మహబూబ్‌ఖాన్ మెకానిక్ షెడ్ ఏర్పాటు చేసి తమ బస్సులను అక్కడ నిలపసాగారని చెబుతుంటారు. కొద్ది రోజులకు ఆ స్థలం చుట్టూరు ప్రహరీ నిర్మించి ఎస్‌ఎంకే పార్కుగా నామకరణం చేశారని కూడా చెబుతుంటారు. అయితే ఈస్థలం తమదిగా భావించిన గ్రామపంచాయతీ వారు పదేళ్ళ క్రితం మార్కెట్ ధరకు తపాలాశాఖకు విక్రయించారు. పోస్టాఫీస్ భవనం నిర్మించాలని వారు కొనుగోలు చేశారు. తీరా వారు పనులు ప్రారంభించే సమయంలో మార్కెట్ ధరలు విపరీతంగా పెరిగినందున మరికొంత నగదు పంచాయతీకి చెల్లించాలని కోరడం, తపాలాశాఖ నిరాకరించడం జ.రిగిందంటుంటారు. కాగా పార్కుకిరువైపులా ఉన్న కోర్టు, రెవిన్యూ కార్యాలయం వారు ఈస్థలం తమకు చెందాలని చెప్పడంతో తపాలాశాఖ వారు తమ బోర్డు ఏర్పాటు చేసినా మిన్నకుండిపోయారు. నాటినుండి ఈపార్కు అటు తపాలాభవనం నిర్మించక, ఇటు పార్కుగా వృద్ధిచేయలేక ముక్కోణపు వివాదంతో అలాగే దర్శమిస్తోంది. సంబంధిత అధికారులు ఎవరైనా చొరవచూపి పార్కుగా వృద్ధి చేయాలని, సమీపంలోని ఉన్నత పాఠశాలకు ఆటమైధానం లేనందున వారికైనా అప్పగించాలని పలువురు కోరుతున్నారు.

# ఫలించిన మేకపాటి స్వప్నం...

**సంగంలో ఐటీఐ కళాశాల**
**నిర్మాణానికి అనుమతులు మంజూరు.....**
**ఏడీఎఫ్ సహకారంతో**
**జీఆర్ఎన్ కన్స్ట్రక్షన్స్ ద్వారా నిర్మాణం...**
**నియోజకవర్గంలో 3వ ఐటీఐ కళాశాల....**
**ఎమ్మెల్యే మేకపాటి విక్రం రెడ్డి..**





**సంగం. మేజర్ న్యూస్.** ఉన్నత విద్యావంతుడు శాసనసభ్యుడిగా మారితే ఆ నియోజకవర్గంలో యువత కలలు సాకరమవుతాయనే దానికి నిదర్శనం సంగంలో త్వరలో జరగనున్న ఐటీఐ కళాశాల నిర్మాణం. ఆత్మకూరు నియోజకవర్గంలో యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణతో అత్యధిక ఉద్యోగ అవకాశాలు లభిస్తాయనే తలిచిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి స్వప్నం సాకరమైంది. ఈ సందర్భంగా ఐటిఐ కళాశాలకు శనివారం అనుమతులు వచ్చాయనితెలియజేశారు.ఆత్మకూరు నియోజకవర్గంలో ఆత్మకూరు, ఏఎస్ పేటలలో ఐటీఐ కళాశాలలు ఉన్నాయి. దీంతో పాటు సంగంలో నూతనంగా ఐటీఐ కళాశాల నిర్మాణానికి అనుమతులు మంజూరు కావడంతో యువత నైపుణ్యాభివృద్ధి వైపు దృష్టి సారించి అత్యధికంగా ఉద్యోగాలు సాధించే మార్గం సుగమమం అయింది. వివరాల్లోకెళితే ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యుడిగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి నియోజకవర్గంలో యువత ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కోసం ఎంతగానో శ్రమిస్తున్నారు. ఈ తరుణంలో గతంలో సంగంలో ఉన్న ఐటీఐ కళాశాలకు భవన వసతి లేకపోవడంతో ఆత్మకూరులో నిర్వహిస్తున్నారనే విషయాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకుల ద్వారా తెలుసుకున్నారు.ఐటీఐ కళాశాల నిర్మాణం జరిగితే సంగం, దాని పరిసర మండలాల విద్యార్థులకు ఎంతో సౌలభ్యంగా ఉంటుందని ఆలోచన చేశారు. గతంలో తమ సోదరుడు దివంగత మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి హయాంలో ఉన్న ప్రతిపాదనలను తెరపైకి తీసుకొచ్చారు. అంతేకాక నియోజకవర్గ అభివృద్ధి కోసం తాను ఏర్పాటు చేసిన ఆత్మకూరు డెవలప్ మెంట్ ఫోరం ద్వారా సంగం ఐటీఐ కళాశాల నిర్మాణానికి జీఆర్ఎన్ కన్స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ నిర్మాణం చేపట్టేలా వారిని ప్రోత్సహించారు. ఈ నేపథ్యంలో కంపెనీ ప్రతినిధులు సంగం ఐటీఐ కళాశాల నిర్మాణ బాధ్యతలు తాము తీసుకుంటామని అయితే కళాశాలకు గంటా రమణయ్యనాయుడు ఐటీఐ కళాశాలగా పేరు ఏర్పాటు చేసేలా చూడాలని ఎమ్మెల్యే మేకపాటికి తెలిపారు. దీంతో సంగంలో ఐటీఐ కళాశాల నిర్మాణం కోసం జీఆర్ఎన్ కన్స్ట్రక్షన్స్ కంపెనీ సీయస్ఆర్ నిధుల ద్వారా నిర్మాణాలు చేపడుతుందని, కళాశాలకు వారు కోరిన విధంగా గంటా రమణయ్యనాయుడు పేరును పెట్టేలా చూడాలని పలుమార్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి విన్నవించారు.ఎమ్మెల్యే మేకపాటి కృషి ఫలితంగా శుక్రవారం కళాశాల నిర్మాణానికి అనుమతులు మంజూరు కావడంతో పాటు గంటా రమణయ్యనాయుడు పేరున కళాశాల ఏర్పాటు కోసం అనుమతులు మంజూరు కావడంతో కళాశాల నిర్మాణానికి మార్గం సుగమం అయింది.ఆత్మకూరు నియోజకవర్గంలో యువత ఉద్యోగ కల్పనే ధ్యేయంగా రానున్న భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకుని వారి కోసం నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందచేసేందుకు నియోజకవర్గంలో 3వ ఐటీఐ కళాళాల నిర్మాణం జరగనుండడంతో ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డికి నియోజకవర్గ ప్రజలు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారు. అలాగే సంగం ఐటిఐ కళాశాల కోసం మండల వైసీపీ సీనియర్ నాయకులు కే రఘునాథ్ రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి దృష్టికి ఎన్నోసార్లు తీసుకెళ్లారు. ఐటిఐ కళాశాలవిజయం సాధించి ఎమ్మెల్యే మేకపాటి విక్రం రెడ్డికి, మండల వైసీపీ సీనియర్ నాయకులు కే రఘునాథ్ రెడ్డికి, ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ ఏడుకొండలు సిబ్బంది,విద్యార్థులు, ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రజలు మమ్మల్ని బండ బూతులు తిడుతుంటే

ఉన్న వెటర్నరీ డాక్టర్ మదన్ మోహన్ పై డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ మండిపడ్డారు. స్టోర్లో అనేక అక్రమాలు చోటుచేసుకున్నాయని ఆయన ఆరోపించారు. దీంతో సమర్థించుకుంటున్న మదన్మోహన్ పై రూప్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.. స్టోర్లో ఏం జరుగుతుందో చెప్పమంటావా.. బయట పెట్టమంటావా.. అంటూ హెచ్చరించడంతో వెటర్నరీ డాక్టర్ కంగుతున్నాడు.. స్టోర్ నిర్వహణ వెటర్నరీ డాక్టర్ కు ఎలా ఇస్తారంటూ ప్రశ్నించారు.. హెల్త్, ఇంజనీరింగ్ సెక్షన్ లో అధికారులు లేరా అంటూ నిలదీశారు.

**– అంకణం ఏడు లక్షలు విలువచేసే స్థలాన్ని 90 వేలకు ఎలా ఇస్తారు..!?**

నగరంలోని మాగుంట లేఔట్ కళ్యాణ మండపం ఎదురుగా ఉన్న కార్పొరేషన్ రిజర్వ్ స్థలం వ్యవహారం కూడా కౌన్సిల్ సమావేశంలో కాక రేపింది. ప్రభుత్వ ఆస్తులను అమ్మే హక్కు ఎవరికి లేదని డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ గుర్తు చేశారు. అలాంటిది అంకణం ఏడు లక్షలు విలువచేసే రిజర్వ్ స్థలాన్ని 90 వేలకు కట్ట పెట్టడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. కార్పొరేషన్ ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు.

**– టిట్కో గృహాల వద్ద పారిశుధ్యం పట్టించుకోరా..?**

వెంకటేశ్వరపురం వద్ద ఉన్న టిట్కో గృహాల పారిశుధ్యం అధ్వానంగా ఉందని,, అక్కడ నివసించే ప్రజలు పడుతున్న కష్టాలు అన్ని ఇన్ని కావని 47వ డివిజన్ కార్పొరేటర్ రామకృష్ణ ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై కమిషనర్ జోక్యం చేసుకొని యూజర్ చార్జెస్ కట్టడం లేనందువల్ల ఈ పరిస్థితి తలెత్తిందని తెలపడంతో.. మరో మారు కమిషనర్ పై పలువురు కార్పొరేటర్లు విరుచుకుపడ్డారు.. అలాగే కార్పొరేషన్ కు చెందిన లాయర్ల కు గౌరవ వేతనం పెంచుతూ అజెండాలో అంశాన్ని పొందు పరచడాన్ని పలువురు కార్పొరేటర్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇది సరైన నిర్ణయం కాదని అభిప్రాయపడ్డారు. మొత్తానికి అజెండాలోని అంశాలను తీర్మానిస్తూ కౌన్సిల్ సభ్యులు ఆమోదించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

# ఈ నెల 27 నుంచి "ఆడుదాం ఆంధ్రా" రిజిస్ట్రేషన్ ప్రక్రియ



రవాణా తదితర కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేసిన కమిటీలు సమన్వయంగా పనిచేయాలని కమిషనర్ సూచించారు. వార్డు సచివాలయాల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అన్ని విధాలా ప్రోత్సాహం అందించి " ఆడుదాం ఆంధ్రా" టోర్నమెంటులో ఆసక్తిగల క్రీడాకారులు, ప్రేక్షకులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ శర్మద, టి.పి.ఆర్.ఓ ప్రసాద్, ఎమ్.పి.డి.ఓ లు, మున్సిపల్ కమిషనర్ లు, తహసీల్దార్ లు, ఎమ్.ఈ.ఓ లు, ఇతర జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ఏడుగురు అరెస్టు,7 బైకులు స్వాధీనం.



**నెల్లూరు క్రైమ్ మేజర్ న్యూస్:** జల్సా లకు అలవాటు పడి, చైన్స్ స్నాచింగ్, బైకు దొంగతనాలకు పాల్పడే 7 మంది దొంగలను నవాబ్ పేట పోలీసులు అరెస్టు చేసినట్లు నగర డిఎస్పీ శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా నగర డిఎస్పీ శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతు వారి వద్ద నుంచి7 బైకులు, మూడున్నర సవర్ల బంగారు గొలుసు, రూ.1100 నగదు తో పాటు ఒక హెల్మెట్ ను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఈ కేసును చేదించిన సిఐ, ఎస్సైలు, పోలీస్ సిబ్బందిని అభినందించారు.

## తక్కెళ్ళపాడు లో పశు విజ్ఞాన బడి కార్యక్రమం



**వింజమూరుమేజర్ న్యూస్** మండలంలోని చాకలకొండ పశు వైద్య కేంద్రం పరిధిలోని ఊటుకురు పంచాయితీ తక్కెళ్ళపాడు గ్రామంలో డా.కొమ్మి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో పశు పోషకులకు పశు విజ్ఞానబడి కార్యక్రమం నిర్వహించారు పశు పోషకులకు పశు పోషణలో తగు సలహాలు, సూచనలు, ముందస్తుగా జబ్బులు రాకుండా నివారణ టీకాలు గురించి తెలిపారు,అలాగే అత్యవసర పశు వైద్య నిమిత్తం 24గంటలు పనిచేసే 1962 అంబులెన్స్ గురించి తెలియజేశారుజీవాల్లో పారుడురోగం నివారణ టీకాలు , పశు కిసాన్ క్రెడిట్ కార్డ్స్ గురించి రైతులకు అవగాహన కల్పించారు

ఈ కార్యక్రమంలో రైతు బరోసా కేంద్ర పశు వైద్య సహాయకులు మహేశ్ గోర్ల,హాజరత్తయ్య , పాడి రైతులు పాల్గొన్నారు

## కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పెళ్లి కానుక అందజేత



**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు మండలం నంది గుంట ఎస్సీ కాలనీలో నివాసం ఉంటున్న గంగపట్ల వెంకయ్య పెంచలమ్మ దంపతుల కుమార్తె కొండమ్మ వివాహానికి కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కాకర్ల సురేష్ హాజరై నూతన వధువును ఆశీర్వదించారు ఈ సందర్భంగా ఆమెకు పదివేల రూపాయల పెళ్ళికానుకను అందజేశారు ఈ సందర్భంగా ఆయన నిండు నూరేళ్లు సౌభాగ్యంతో వర్ధిల్లాలని మంగలాక్షతులతో ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సీఈఓ కాకర్ల వెంకట్ మన్నెం మధు రెడ్డి కోనేటి మార్కండేయులు మహేష్ ఎస్సీ సెల్ కన్వీనర్ గంగపట్ల వెంగయ్య తదితరులు ఉన్నారు

## టీబి లెప్రసీ వ్యాధుల పైన అప్రమత్తంగా ఉండండి



**సీతారామపురం మేజర్ న్యూస్**టీబి మరియు లెప్రసీ వ్యాధులపై మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా టీబి లెప్రసీ ప్రత్యేక అధికారి డాక్టర్ ఖాదర్ వలీ తెలిపారు. శనివారం నాడు సీతారామపురం ప్రభుత్వ వైద్యశాలను ఖాదర్ వలీ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లెప్రసీ టీబీ వ్యాధిగ్రస్తులు సరైన సమయంలో మందులు ఆహారం తీసుకుంటే వ్యాధిని త్వరగా నయం చేసుకోవచ్చని తెలిపారు. టీబీ రోగులు టీబీ మాత్రలు తీసుకొని ప్రభుత్వం అందించే ఫుడ్ బాస్కెట్ లోని ఆహారాన్ని తీసుకుంటే సకాలంలో వ్యాధి పూర్తిస్థాయిలో నయం అవుతుంది తెలిపారు. అనంతరం డాక్టర్ స్వప్నతో కలిసి టీబీ రోగుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులను, వ్యాక్సిన్ ఉన్న గదులను, మందుల స్టోర్ రూమ్ ను పరిశీలించి స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. లెప్రసీ రోగులకు కాళీ చెప్పులు పంపిణీ చేశారు. ల్యాబ్ ను పరిశీలించి వారం నుంచి దగ్గు ఉన్న ప్రతి ఒక్కరికి గళ్ళ పరీక్షలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చినుకు పడితే చిరాకు గొడుగుకు చిల్లి ఉంటే అసహానం



**నెల్లూరు మేజర్ న్యూస్** చిరాకు అసంహానం తోనే వానల్లో జీవితాలు గడిపేస్తున్నారు ఈ పేదలు జనసేన పార్టీ నెల్లూరు సిటీ నిర్దేశకులు వేములపాటి అజయ్ సూచనలతో జనసేన ఆధ్వర్యం లోనెల్లూరు సిటీ 10వ డివిడన్ పత్తి వారి స్కూలు వద్ద అప్పల సుశీలమ్మ ఫౌండేషన్ సౌజన్యం తో జనసేన నాయకులు వెంకటరమణ దాదాపు గా 15 పూరి గుడిసె ల పై పట్టలు ఏర్పాటు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ

పేరుకు సిటి యే గాని కొన్ని ప్రాంతాల్లో పేదలు దశాబ్దాలు దాటి ఇలా పూరిగుడిసెలో ఎండకి ఎండి వానక తడుస్తూ బతికేస్తున్నారు

హౌస్ ఫర్ ఆల్ అంటూ ప్రభుత్వం అమలు చేయాల్సిన పథకాలు ఇటువంటి వారికి వర్తించవా జనసేన పార్టీ ఆధ్వర్యంలో సిటీ నిర్దేశకులు వేములపాటి అజయ్ సూచనలతో పత్తి వారి స్కూల్ వద్ద పై పట్టలను కప్పి పేదల పేదవారికి కొంతవరకు ఊరట ఇవ్వడం జరిగింది

బయటకు వెళ్లినప్పుడు కాసేపు వర్షం కురిస్తే చాలు ఇంటికెళ్లి బట్టలు మార్చుకునేదాకా చిరాకుగా ఉంటుంది చిన్నపాటి వానలో గొడుగు వేసుకున్నప్పుడు చిన్న దానికి చిల్లులు ఉంటే తీవ్రమైన అసహనం వ్యక్తపరుస్తారు.అటువంటిది పేదలు దశాబ్దాలుగా చిరాకు, అసహనంతోనే ఈ పూరి గుడిసెల్లో కాపురం ఉంటున్నారు.నెల్లూరు సిటీ అభివృద్ధి పథంలో దూసుకుపోతుంది అనే నాయకులకు సిటీ లో ఇలాటి ప్రదేశాలు కనబడవా ఇది సిటీ ఏనా అనిపిస్తుంది. ఇటువంటి వారిని ఓట్లు ఉపయోగించుకొని కోట్లు సంపాదిస్తున్న నాయకులు కనీస వస్తువులు కల్పించి వాళ్ళ గృహాలను మెరుగుపరిచేందుకు సహాయం చేయవలసిందిగా కోరుతున్నాను. మేము కప్పిన 5000 రూపాయల లోపు పట్టా వాళ్ళకి పూర్తి ఊరటఅయితే ఇవ్వలేదు. కానీ ప్రభుత్వానికి ఈ విషయం గుర్తు చేసే ప్రయత్నం చేస్తున్నాము. వీరిని కూడా మనుషులుగా గుర్తించి విలాసాల్లో మునిగితేరుతున్న మీరు కనీస సౌకర్యాల్ని వీళ్ళకి కల్పించాల్సిందిగా జనసేన పార్టీ తరపున విజ్ఞప్తి చేస్తున్నాము ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్,అధికార ప్రతినిధి కృష్ణారెడ్డి,జనసేన సీనియర్ నాయకులు చిరంజీవి యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏటూరి రవికుమార్,జనసేన సీనియర్ నాయకులు శేఖర్ రెడ్డి,11వ డివిజన్ ఇంచార్జ్ రమణ,ఐదో డివిజన్ జనసేన నాయకులు మోష,కోవూరు జనసేన కేర్ టేకర్ గుడిహరి రెడ్డి,పదో డివిజన్ జనసేన నాయకులు పత్తి రాము,వీర మహిళలు నాగరత్నం,రేణుక, జనసేన ముఖ్య నాయకులు హేమచంద్ర యాదవ్,మౌనిష్ ఇశాఖ్, కేశవ,ప్రశాంత్ గౌడ్, ప్రభాకర్,విష్ణు,శర్మ తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహార ప్యాకెట్లు పంపిణీ..

**పొదలకూరు మేజర్ న్యూస్** పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం లో శనివారం క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహార ప్యాకెట్లను పంపిణీ చేసినట్లు హాస్పిటల్ సూపరింటెండెంట్ ప్రసాద్ తెలిపారు. డిఎంహెచ్ఓ, అడిషనల్ డిఎంహెచ్ఓ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నపిల్లల వైద్యులు మల్లికార్జున, గైనకాలజిస్ట్ పద్మావతి, టీబీ యూనిట్ పర్యవేక్షకులు సుధాకర్, శబరినాథ్, ల్యాబ్ టెక్నిషియన్ బోజి, ఆరోగ్య పర్యవేక్షకురాలు మస్తానమ్మ, ఆరోగ్య సహాయకులు కామాక్షమ్మ, వెంకటేశ్వర్లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రోటరీ వెస్ట్ క్లబ్ కు అవార్డుల పంట




**గూడూరు, మేజర్ న్యూస్** రోటరీ క్లబ్ విశేష సేవలకు గుర్తింపే వచ్చిన పురస్కారాలు నిదర్శని వక్తలు పేర్కొన్నారు. డిఎన్ఆర్ కమ్యూనిటీ హాల్ నందు జరిగిన సమావేశంలో సీనియర్ రొటేరియన్ ఎల్ల సిరి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ బాంబే టు గోవా క్రూజ్ లో జరిగిన ఈ అవార్డు ఫంక్షన్ లో బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డు బండి ధనంజయ రెడ్డి, బెస్ట్ జోన్ సెక్రెటరీ అవార్డు వాసు గౌడ్ ఫాస్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ వెంకటేష్, ఫాస్ట్ గవర్నర్ ఓమ్మిన సతీష్ చేతుల మీదుగా తీసుకోవటం చాలా సంతోషంగా ఉందని వారిని అభినందించారు. ఇవే కాకుండా 100% టిఆర్ఎఫ్ కాంట్రిబ్యూషన్ అవార్డు, 100% మెంబర్షిప్ గ్రోత్ అవార్డు, 100% రిజిస్ట్రేషన్ అవార్డు మొత్తం తొమ్మిది అవార్డులు రోటరీ వెస్ట్ క్లబ్ కి రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. కోస్టల్ జోన్ అసిస్టెంట్ గవర్నర్ శ్యాంసుందర్ రావు మాట్లాడుతూ వెస్ట్ క్లబ్ చేసిన సేవలకు గుర్తింపు లభించిందని అన్నారు. ఆడిటర్ రామ్మోహన్ రావు మాట్లాడుతూ బెస్ట్ క్లబ్ అవార్డు రావడం వెనుక ప్రతి రోటేరియన్ సహకారం ఉందని వారందరినీ అభినందిస్తున్నానని అన్నారు. క్లబ్ అధ్యక్షులు కె సనత్ కుమార్ రెడ్డి వారిని అభినందిస్తూ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సేగు శ్రీనివాసులు, సుబ్రమణ్యం, సుధాకర్, డి విజయ భాస్కర్ రెడ్డి, రాఘవరెడ్డి, ఎం శ్రీనివాసులు, గిరిబాబు, కోట కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### ఆడుదాం ఆంధ్రాటోర్నమెంట్స్‌లో ఆసక్తిగలవారు పాల్గొనాలి -ఎంపిడివో ఐజాక్‌ప్రవీణ్



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఆడుదాం ఆంధ్రా టోర్నమెంట్స్‌లో ఆసక్తిగల క్రీడాకారులంతా పాల్గొనాలని ఆత్మకూరు ఎంపిడివో పి.ఐజాక్‌ప్రవీణ్ కోరారు. ఆయన శనివారం తమ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించి ఈ టోర్నమెంట్స్ గురించి వివరించి గ్రామాల్లో ప్రచారం చేయాలని, ఆసక్తిగలవారంతా పాల్గొనేలా చూడాలని కోరారు. ఆడుదాంఆంధ్రా టోర్నమెంట్స్‌లో వాలీబాల్, క్రికెట్, కబడ్డీ, షటిల్‌బ్యాడ్మింటన్, ఖోఖో ఆటలుంటాయన్నారు. ఈనెల27వతేదీనుండి డిసెంబర్2వతేదీ వరకు ఆసక్తిగలవారంతా తమ సమీప సచివాలయాల్లో పేర్లు నమోదు చేసుకోవాలని ఐజాక్‌ప్రవీణ్ పేర్కొన్నారు. 15సంవత్సరాల వయసు పైబడిన ప్రతి ఒక్కరూ ఈటోర్నమెంట్స్‌లో పాల్గొనేందుకు అర్హులని ఆయన తెలిపారు. ఒక్కొక్కరు రెండింటికి మించి ఆటల్లో పాల్గొనారదన్నారు. పురుషులకు. మహిళలకు వేర్వేరుగా పోటీలు నిర్వహిస్తామన్నారు. డిసెంబర్ 11వతేదీనుండి సచివాలయ పరిధి విజేతలను మండలస్థాయికి ఎంపికచేస్తామన్నారు. ప్రభుత్వమే అవసరమైన ఆట వస్తువులను సమకూరుస్తుందని ఎంపిడివో వివరించారు. ఔత్సాహిక క్రీడాకారులంతా అధికంగా ఈ టోర్నమెంట్స్‌లో పాల్గొనాలని ఐజాక్‌ప్రవీణ్ కోరారు. పంచాయతీ కార్యదర్శులందరూ పాల్గొనాలని ఆయన సూచించారు.

## ఆత్మకూరులో వర్షాల్లోనైనా బ్లీచింగ్, మలాథియాన్‌కు నోచుకోదా...

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:**మున్సిపాలిటీగా, రెవిన్యూడివిజన్‌కేంద్రంగా, నియోజకవర్గ కేంద్రంగా ఉన్న ఆత్మకూరు పట్టణంలో కనీసం వర్షాల సమయంలోనైనా బ్లీచింగ్ చల్లేందుకు, మలాథియాన్‌ను పిచికారి చేయించేందుకు నోచుకోదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. దాదాపు రెండేళ్ళుగా ఆత్మకూరులో బ్లీచింగ్ చల్లడం కానీ, దోమలనివారణకు మలాథియాన్‌ను పిచికారీ చేయించడం కానీ జరగడం లేదు. అసలే ఆత్మకూరు పట్టణంలో చుట్టూరా పంటపొలాలు, మద్యలోనే పంటకాలువలు ఉండడం, కాలువలు మురుగుకాలువల్లాగా దర్గంధభరితంగా ఉండడం, నిత్యం పందులు విపరీతంగా సంచరిస్తూ ఆకాలువల్లో దొర్లాడుతుండడం, తదితర కారణాలతో దోమలు విపరీతంగా ఉంటుంటాయి. అదీగాక డ్రైనేజి వ్యవస్థ అస్థవ్యస్థంగా ఉంది. అందునా పట్టణం కావడంతో ఎక్కడపడితే అక్కడ వ్యర్థాలను వేస్తుంటారు. అలాంటి పరిస్థితి ఉన్న ఆత్మకూరులో గత నాలుగు రోజులుగా ఎడతెరిపిలేకుండా ముసురుపట్టి వర్షం ఓమోస్తరుగా కురుస్తోంది. ఇక దోమలు మరింతగా విజృంభిస్తున్నాయి. కనీసం ఇలాంటి సమయాల్లోనైనా పట్టణంలో బ్లీచింగ్ చల్లిద్దాం, మలాథియాన్‌ను పిచికారి చేయిద్దామనే యోచనే పాలకులకు లేకపోవడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఇలాంటి సమయాల్లో కూడా ప్రతిప్రతినిధులు, నాయకులు స్పందించలేరా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. మరో రెండురోజులు కూడా భారీ వర్షాలు అని వాతావరణ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. మరి ఇప్పటికైనా పురపాలకులు స్పందిస్తారేమో చూడాల్సి ఉంది.

# కనికరించని పాలకులు



### సమ్మెబాటలో అంగన్‌వాడీలు 8నుండి సమ్మెకు నోటీసు

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్**: న్యాయమైన తమ కోర్కెలను పాలకులు ఆమోదించడం లేదని, దయనీయమైన తమ పరిస్థితిపట్ల ఏమాత్రం కనికరించడంలేదని, ఇచ్చిన హామీలు కూడా నెరవేర్చడంలేదని తీవ్ర ఆవేదనలో ఉన్న అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు సమ్మెబాటకు నిర్ణయించుకున్నారు. ఈమేరకు రాష్ట్ర కమిటి పిలుపుమేరకు డిసెంబర్8వతేదీనుండి నిరవధిక సమ్మెకు సమాయత్తమవుతున్నారు. అందులోభాగంగా ఆత్మకూరులో అంగన్‌వాడీ వర్కర్స్‌అండ్ హెల్పర్స్‌యూనియన్ ప్రాజెక్టుకమిటీ ప్రధానకార్యదర్శి పి.రాధ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో సూపర్‌వైజర్ ఎం.రత్నమ్మకు సమ్మెనోటీసును అందజేశారు. ఈసందర్భంగా పి.రాధ మాట్లాడుతూ తెలంగాణా కన్నా అదనంగా మనరాష్ట్రంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులకు వేతనాలు చెల్లిస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి పట్టించుకోవడం లేదని, సుప్రీమ్‌కోర్టు తీర్పుప్రకారం గ్రాట్యుటి అమలు చేయడం లేదని, పూర్తిసమయం కేటాయించి విధులు నిర్వహిస్తున్నా తాము కనీసవేతనాలకు నోచుకోవడం లేదని, ఎన్నిదపాలు ఆందోళనలు చేసినా ఏమాత్రం ఫలితమివ్వలేదని, దాంతో అనివార్యమై డిసెంబర్8వతేదీనుండి నిరవధిక సమ్మెకు తమ యూనియన్ అధిష్టానం నిర్ణయించిందని తెలిపారు. పెరుగుతున్న నిత్యావసరసరుకుల ధరలు, విద్యుత్, ఆర్టీసీ చార్జీలు తదితరాల దృష్ట్యా తమకు కనీసవేతనాలివ్వాలని పదేపదే తాము కోరుతూ న్యాయమైన తమ కోర్కెలను ఆమోదించాలని ప్రాధేయపడుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదని ఆవేదనతో రాధ పేర్కొన్నారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు నిబంధనలమేరకు సేవలందిస్తున్నామని, రకరకాల యాప్‌లతో సతమతమవుతున్నామని, అదనపు పనిభారం పెరిగిందని, విజిట్ల పేరుతో ఫుడ్‌కమీషనర్, ఇంకా పలువురు అవమానిస్తూ వేధింపులకు గురిచేస్తున్నారని ఆమె పేర్కొన్నారు. అంగన్‌వాడీలకు తెలంగాణాకన్నా అదనంగా వేతనాలు చెల్లించాలని, రాష్ట్రంలో అంగన్‌వాడీలందరికీ సుప్రీమ్‌కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటి అమలుచేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ 5లక్షలు ఇవ్వాలని, వేతనంలో సగం పెన్షన్‌గా ఇవ్వాలని, మినీసెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, మినీవర్కర్లకు ప్రమోషన్ ఇవ్వాలని, హెల్పర్ల ప్రమోషన్లకు వయోపరిమితి 50సంవత్సరాలకు పెంచాలని, రాజకీయజోక్యం అరికట్టాలని, ఎఫ్‌ఆర్‌ఎస్‌ను రద్దుచేయాలని, అన్ని యాప్‌లను ఒకే యాప్‌గా మార్చాలని, సర్వీసులో ఉంటూ మృతిచెందిన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, భీమా అమలుచేయాలని, పెండింగ్‌లో ఉన్న సెంటర్ అద్దెలు, టిఏబిల్లులు తదితర బకాయిలను వెంటనే చెల్లించాలని, వేతనంతోకూడిన మెడికల్‌లీవ్ సౌకర్యం కల్పించాలని, రిటైర్మెంట్ వయసు 62సంవత్సరాలకు పెంచాలని, గౌరవవేతనాన్ని సిపిఎంఎస్ నుండి తొలగించాలని, అన్ని సంక్షేమపథకాలు అమలుచేయాలని, లబ్దిదారులకు నాణ్యమైన ఆహారాన్ని సరఫరాచేయాలని, ప్రీస్కూల్‌లను బలోపేతం చేయాలన్న డిమాండ్ల సాధనకోసం అంచెలంచెల పోరాటాన్ని తమ యూనియన్ నిర్ణయించిందని రాధ పేర్కొన్నారు. అందులోభాగంగా నవంబరు20వతేదీ ఐసిడిఎస్ సిడిపివోలు, పిడిలకు సమ్మె నోటీసులివ్వడం, 20నుండి25వతేదీ వరకు ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు ఇవ్వడం, 23న జిల్లా కేంద్రాల్లో , ఆర్డీవో కేంద్రాల్లో రౌండ్‌టేబుల్ సమావేశాలు, 25నుండి30వరకు సెక్టార్‌మీటింగ్ ప్రచారం, డిసెంబర్1నుండి 5వరకు లబ్దిదారుల్లో ప్రచారం, డిసెంబర్6న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాలకు వినతిపత్రాల సమర్పణ, మానవహారం , డిసెంబర్1నుండి8వతేదీవరకు నల్లబ్యాడ్జిలతో సెంటర్లకు హాజరవడం, అప్పటికీ తమ కోర్కెలను ఆమోదించకుంటే 8వతేదీనుండి నిరవధిక సమ్మెకు దిగడం చేసేలా తమ యూనియన్ రాష్ట్ర కమిటీ నిర్ణయించిందని రాధ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సెక్టారు లీడర్లు ఎస్. విజయమ్మ, ఆర్.సుప్రజ, యూనియన్ ప్రతినిధులు హామీదా, నీలిమ తదితరులు పాల్గొన్నారు.

# మృతులకుటుంబాలకు “కంచి” ఆర్థికసాయం





### మానవసేవయే మాధవసేవ సేవలోనే అత్యంత సంతృప్తి



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులోని ప్రభుత్వ జిల్లావైద్యశాలలో తమ శ్రీసాంబశివచారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రారంభించిన నిత్యాన్నదాన పథకాన్ని నిరంతరాయంగా జీవితకాలం కొనసాగిస్తామని ప్రకటించి గత 8నెలలుగా సాగిస్తున్న ట్రస్ట్ చైర్మెన్, బృహత్తర అన్నదానప్రధాత కంచి పరమేశ్వరరెడ్డి మరో వినూత్న ఆర్థికచేయూత కార్యక్రమానికి శ్రీకారం చుట్టగా శనివారం నలుగురు మృతుల కుటుంబాలకు 10వేల రూపాయల వంతున 40వేల రూపాయలు ఆర్థికసాయమందించారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని ఎవరైనా మృతిచెందితే ఆ కుటుంబాలకు 10వేల రూపాయల వంతున ఆర్థికసాయమందించేలా నిర్ణయించానని ప్రకటించిన కంచి గతనెల21వతేదీ నుండే ఈ కార్యక్రమాన్ని అమలులోకి తెచ్చారు. ఈమేరకు శనివారం ఆత్మకూరులోని నారాయణరావుపేటలో మృతిచెందిన షేక్ ఖాజావలి కుటుంబాన్ని, ఆచారివీధిలో మృతిచెందిన నల్లజాముల వెంకటేశ్వర్లు కుటుంబాన్ని, అరుందతీయపాళెంలో మృతిచెందిన ఉసురుపాటి రామ్మూర్తి కుటుంబాన్ని, ఏసిఎస&ఆర్‌కాలనీలో మృతిచెందిన నూతలపాటి పెంచలయ్యకుటుంబాన్ని పరమేశ్వరరెడ్డి పరామర్శించి ఆ కుటుంబాలకు 10వేల రూపాయల వంతున 40వేల రూపాయల ఆర్థికసాయాన్ని అందజేశారు. మృతుల కుటుంబాల వారు దాతకు ధన్యవాదాలు తెలుపగా వైసిపి నాయకుడు కొండా వెంకటేశ్వర్లు , క్రెడ్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు వాగాల శ్రీహరి, తదితరులు మృతులకుటుంబాలకు ఆర్థికంగా చేయూత ఇచ్చిన దాత కంచి సేవానిరతిని కొనియాడి అభినందించి ధన్యవాదాలు తెలిపారు. మానవసేవయే మాధవసేవగా తాను భావిస్తుంటానని, సేవలోనే అత్యంత సంతృప్తి లభిస్తుందని, అందుకే తనవంతుగా తమ ట్రస్ట్ ద్వారా తన జన్మభూమి ఆత్మకూరులో సేవలందించాలని సంకల&ఇ్పంచానని, స్థానిక ప్రభుత్వ జిల్లా వైద్యశాలలో నిత్యాన్నదాన కార్యక్రమం ప్రారంభించి కొనసాగిస్తున్నానని, దాంతో పాటు మున్సిపల్ పరిధిలో మృతిచెందిన వారి కుటుంబాలకు తమవంతుగా 10వేల రూపాయల ఆర్థికసాయమందించే కార్యక్రమాన్ని ప్రారంభించి అందరి సహకారంతో కొనసాగిస్తున్నాని పరమేశ్వరరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిత్యాన్నదాన కార్యక్రమ పర్యవేక్షకులు, కంచి సన్నిహితులు కె.వి.శేషారెడ్డి, మల్లవరపు జయేంద్రప్రసాద్‌రెడ్డి, సోమవరపు యానాదిరెడ్డి, మెప్మా ఆర్‌పిలు సమీనా, నాగరాణి, శాంతి, ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కుల గణన సక్రమంగా చేయండి.

## ఎంపీడీఓ లక్ష్మణ్ రావు.



**ముత్తుకూరు నవంబర్ 25( మేజర్ న్యూస్)** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న కుల గణన సర్వే ప్రక్రియను గ్రామ వాలంటీర్లు ప్రభుత్వ అధికారులు సక్రమంగా నిర్వహించాలని ఎంపీడీవో లక్ష్మణ్ రావు అన్నారు. శనివారం తాళ్లపూడి గ్రామ సచివాలయం నందు కుల గణన సర్వే ప్రక్రియ పై గ్రామ వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం జరిగింది. గ్రామ సచివాలయం డిడిఓ రాజేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడారు. కులాన్ని గుర్తించి నమోదు చేసే ప్రక్రియలో ప్రణాళికబద్ధంగా ఉండాలన్నారు. ఉదయాన్నే నివాస గృహాలకు వెళ్లి సర్వే చేస్తే కుటుంబ సభ్యులు అందుబాటులో ఉంటారని ఆయన పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు చెప్పే కులాన్ని కచ్చితంగా విని నమోదు చేయాలన్నారు. ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు

## పంచాయతీ సెక్రటరీ

## విద్యార్థులకు వితరణ



**దక్కిలి మేజర్ న్యూస్** దక్కిలి మండలం వెల్లంపల్లి ఎస్టిసి ప్రాథమిక పాఠశాల గిరిజన విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్ లు, రబ్బరులు, షార్ప్నర్లు మొదలైనవి 35మంది విద్యార్థులకు స్వచ్ఛందగా ఓ పంచాయతీ కార్యదర్శి కానుకగా అందజేయడం జరిగింది. విద్యార్థులకు తనవంతు బాధ్యతగా వాటిని అందజేశాడని తన పేరు, ప్రచారం చేసుకోవడం తనకి ఇష్టం లేదని అజ్ఞాత పంచాయతీ కార్యదర్శి పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూడల పెంచలయ్య కు వివరణ ఇచ్చారు. శనివారం వాటిని గ్రామ సర్పంచ్ శ్రీమతి చింతపూడి సుజాత, పేరెంట్స్ కమిటీ చైర్మన్ శ్రీమతి గాలి లక్ష్మి ద్వారా విద్యార్థులకు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూడల పెంచలయ్య, ఉపాధ్యాయలు పిచ్చుక తేజో వర్మ, శానిటేషన్ వర్కర్ ఈగ గంగమ్మ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శికి విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## బోల్తా పడ్డ క్రేన్ - తప్పిన పెను ప్రమాదం.



**నాయుడుపేట (మేజర్ న్యూస్):**నాయుడుపేట పట్టణంలోని ఫైర్ స్టేషన్ ఎదుట శనివారం రహదారి నిర్మాణానికి అడ్డుగా ఉన్న కరెంటు స్తంభాలను తొలగిస్తున్న ఓ క్రేన్ అదుపుతప్పి బోల్తా పడింది. కాగా క్రేన్ తొలగించిన కరెంటు స్తంభం రోడ్డు కట్టంగా పడిపోయింది. నిత్యం రద్దీగా ఉండే ఈ మార్గంలో కరెంటు స్తంభాలను తొలగిస్తున్న సమయంలో రోడ్డుపై ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. క్రేన్ డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించడంతో అతనికి ఎలాంటి గాయాలు కాలేదు. నిత్యం రద్దీగా ఉండే రహదారిపై కరెంటు స్తంభాల పనులు చేసేటప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాల్సిన అవసరం ఉందని అందుకు తగినంత మంది సిబ్బందిని నియమించవలసి ఉన్నప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరించడం మంచిది కాదని ప్రజలు వాపోతున్నారు.

# సంక్షేమ పాలన జగనన్నతోనే సాధ్యం



### గూడూరు ఎమ్మెల్యే వరప్రసాద్

**కోట మేజర్ న్యూస్** సంక్షేమ పాలన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యమని గూడూరు ఎమ్మెల్యే వరప్రసాద్ పేర్కొన్నారు. మండల పరిధిలోని కోట బిట్టు 1 సచివాలయ పరిధిలో శనివారం ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం నిర్వహించారు. ముందుగా సచివాలయం వద్ద ఏర్పాటుచేసిన సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేశారు. గ్రామ వాలంటీర్లకు కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నవరత్నాల పథకాల ద్వారా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో ముందుకు సాగిపోతుందన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం అభివృద్దే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి సువర్ణ పరిపాలన అందిస్తున్నారన్నారు. రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల ఇంటి ముంగిటకే పరిపాలన అందించి గాంధీజీ కలలగన్న గ్రామ స్వరాజ్యం అందుబాటులోకి తెచ్చారన్నారు. రానున్న ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించి జగన్ మోహన్ రెడ్డిని ఆదరించి మరొక్కసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ పలగాటి సంపత్ కుమార్ రెడ్డి, జె సి ఎస్ కన్వీనర్ ఎంపీటీసీ షేక్ మొబిన్ భాష ,సర్పంచ్ ఇండ్ల వెంకటరమణమ్మ ,వైయస్సార్సీపి బీసీ నాయకులు గురుస్వామి, చిట్టేడు సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు ఉలవకాయల ప్రసాద్ ఎంపీడీవో భవాని ,ఎంఈఓ మస్తానయ్య ,జగదీష్ ,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు సచివాలయ సిబ్బంది ,వాలంటీర్లు, గృహసారథులు ,తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సేవకు యుటిఎఫ్ ముందుంటుంది-యుటిఎఫ్ అధ్యక్షులు రాజశేఖర్.



**నాయుడుపేట (మేజర్ న్యూస్):**తిరుపతి జిల్లా నాయుడుపేట మండల యూటీఎఫ్ కౌన్సిల్ సమావేశం నాయుడుపేట బ్రాహ్మణ వీధిలోని యూటీఎఫ్ ఆఫీస్ నందు శనివారం నాడు నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని క్రింది విధంగా ఎన్నుకోవడం జరిగింది. మండల గౌరవాధ్యక్షులుగా జి.శంకరయ్య, అధ్యక్షులుగా కె.సుబ్బారావు, సహాధ్యక్షులుగా డి.సావిత్రి, రెండవ సహాధ్యక్షులుగా ఎమ్.రమేష్, ప్రధాన కార్యదర్శిగా టి.గోవర్ధన్ రెడ్డి, కోశాధికారిగా ఓ.సురేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహిళా కమిటీ కన్వీనర్ గా ఎన్.స్నేహలతని ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ఎన్నికల పరిశీలకులుగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జిజే రాజశేఖర్, అబ్జర్వర్ గా యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఎం.రామ్మూర్తి రాజు, జిల్లా గౌరవ అధ్యక్షులు కే.శేఖర్ మరియు జిల్లా కార్యదర్శి హరిబాబు హాజరవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా యుటిఎఫ్ అధ్యక్షులు రాజశేఖర్ గారు మాట్లాడుతూ 1974లో ఏర్పడిన యుటిఎఫ్ సంఘం ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని ఈరోజు ఉపాధ్యాయ లోకానికి నెంబర్ వన్ సంఘంగా కొనసాగుతుండడం, రాష్ట్రవ్యాప్తంగా లక్షకు పైగా సభ్యత్వం కలిగి ఉండడం హర్షణీయమని పేర్కొన్నారు. మనం ప్రభుత్వాల నుంచి ఏమి సాధించాలన్న ఉద్యమాలు, పోరాటాల ద్వారా మాత్రమే సాధించగలమని,

ప్రభుత్వాలు ఏవి ఉద్యోగులకు ఊరికే ఇవ్వవని,

భవిష్యత్తులో ఉద్యోగ ఉపాధ్యాయులు మరిన్ని పోరాటాలకు సిద్ధమవ్వాలని పిలుపు ఇచ్చారు. నిజాయితీ,నిబద్ధత, ఐక్యత,

ఎటువంటి ప్రలోభాలకు లొంగని ఏకైక సంఘం యుటిఎఫ్ మాత్రమేనని ఆయన తెలియజేశారు.

ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు యుటిఎఫ్ నియమ నిబంధనలకు కట్టుబడి, సంఘ బలోపేతానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

## శ్రీ వారి కి తిరుచ్చి పల్లకి సేవ

**రాపూరు మేజర్ న్యూస్:**-మండలం పరిధిలో నే పెంచలకోన క్షేత్రం నందు శనివారం సందర్భంగా స్వామి వారికీ ఉదయం అభిషేకం గావించిన అనంతరం కన్నుల పండుగగా కళ్యాణోత్సవం నిర్వహించినారు. సాయంత్రం చెంచులక్షీ, ఆదిలక్ష్మి సమేత నరసింహ స్వామి వారి కి తిరుచ్చి పల్లకి సేవను ప్రధానార్చకులు,వేదపండితుల మంత్రోచ్ఛరణలతో మంగళ వాయిద్యలు,గిరిజనుల వాయిద్య నడుమ సహస్రధీపాలంకరణ సేవ(ఊంజల్ సేవ) వైభవంగా నిర్వహించడమైనది. భక్తులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా క్యూలైన్ల ఏర్పాట్లు,మంచి నీరు సరఫరా,అన్నదానం మొదలగు కార్యక్రమాలు సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వాహణాధికారి ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహించడం జరిగినది. అదేవిధంగా ఆదివారం కార్తీక శుద్ధ చతుర్దశి సాయంత్రం విశ్వక్సేన పూజ పుణ్యాహవాచనం అంకురార్పణ మరియు సోమవారం కార్తీక శుద్ధ పౌర్ణమి ఉదయం ఏకోత్తర సహస్ర (1001)



కలశాభిషేకము,సాయంత్రం శ్రీవారి ఆలయమునందు కృతిక దీపోత్సవము కార్యక్రమము అత్యంత వైభవముగా జరుగునని యావన్మంది భక్తాగ్రేసలేల్లరు విచ్చేసి శ్రీవార్లను దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించవలసినదిగా కె.జనార్ధన్ సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వాహణ అధికారి తెలియజేసినారు.

## డీకే డబ్ల్యూ కళాశాలలో

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు.




**నెల్లూరు ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:**నెల్లూరు నగరంలోని డీకే డబ్ల్యూ కళాశాల లో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షులుగా వైస్ ప్రిన్సిపాల్ రమణారావు వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం రూపకల్పనలో వచ్చిన సమస్యలను , ఓటు హక్కు వినియోగాన్ని, సార్వజనిన ఓటు హక్కు కల్పించుట యందు కృషి చేసిన వ్యక్తుల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ లక్ష్మీనారాయణ, సివిల్ జడ్జి కె. వాణి, డాక్టర్ సుబ్రహ్మణ్యం, డాక్టర్ రాంబాబు, రమణారెడ్డి, రాజనీతి శాస్త్ర విభాగాధిపతి కె. జోజి పాల్గొన్నారు.

## మార్కెట్ అసోసియేషన్ సభ్యులతో సమావేశం

**నెల్లూరు కలెక్టరేట్ ( మేజర్ న్యూస్)**వ్యవసాయ మార్కెట్ కమిటీ నెల్లూరు ప్రధాన కార్యాలయం నందు చైర్మన్ పేర్నాటి కోటేశ్వర్ రెడ్డి అధ్యక్షతన ఏ.సి.ఎస్.ఆర్ కూరగాయల మార్కెట్ అసోసియేషన్ వారితో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు వారి సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకురావడం జరిగింది. అలానే వాటిల్ని పరిష్కరించేందుకు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పేర్నాటి కోటేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మార్కెట్ ను పరిశుభ్రంగా ఉంచవలెనని, ప్రతి షాపు ముందు ధరల పట్టికలు, డస్ట్ బిన్ లను ఏర్పాటు చేయవలెనని సూచించారు.

# అంగన్వాడి కేంద్రాలలో సౌకర్యాలను కల్పించేందుకు నాడు నేడు



### జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ బిహేనా సుజన్

**వింజమూరు మేజర్ న్యూస్** అంగన్వాడి కేంద్రాలలో మౌలిక వసతులు సదుపాయాలను కల్పించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మన అంగన్వాడీ నాడు నేడు కార్యక్రమాన్ని అమలు చేస్తుందని జిల్లా స్త్రీ శిశు సంక్షేమ ప్రాజెక్టు డైరెక్టర్ బి హేనాసుజన్ తెలిపారు శనివారం స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో అంగన్వాడీ కార్యకర్తలకు సూపర్వైజర్లకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ ప్రాజెక్టు పరిధిలోని వింజమూరు కలిగిరి కొండాపురం మరియు జలదంకి మండలంలోని మొత్తం 74 అంగన్వాడి కేంద్రాలకు నాడు నేడు కింద మరమ్మత్తుల నిమిత్తం నిధులు మంజూరు చేసి ఉన్నారని ఆమె అన్నారు ఆ పనులలో త్వరితగతిన పూర్తి చేయాలని అందులో భాగంగానే ఈ శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశామని తెలిపారు భవనాలు మరమ్మత్తులు జరిగినట్లయితే చిన్నారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉంటుందని ఆటపాటలు విద్యా నేర్చుకునేందుకు అవకాశం అవుతుందని తెలిపారు ప్రభుత్వం చిన్నారుల పట్ల చూపుతున్న శ్రద్ధ వారి సంక్షేమం పట్ల కనపరుస్తున్న ఆసక్తి ఎంతో గొప్పదని ప్రభుత్వ ఆశయాలను లక్ష్యాలలో సఫలీకృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు కావున కార్యకర్తలు సూపర్వైజర్లు తగిన జాగ్రత్తలు వహించి మరమ్మతులు త్వరగా పూర్తిచేసేందుకు కృషి చేయాలని తెలిపారు అనంతరం ఆమె గృహ సందర్శన చేసి బరువు తక్కువ పిల్లలను గుర్తించి వారికి సరైన పౌష్టికాహారం అందుతుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో స్థానిక సిడిపిఓ పద్మజా కుమారి అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సిహెచ్ ఉషారాణి విద్యాశాఖ టెక్నికల్ సపోర్టు పి నేతాజీ పి లావణ్య మరియు ఉదయగిరి వింజమూరు ప్రాజెక్టు పరిధిలోని సూపర్వైజర్లు కార్యకర్తలు హాజరయ్యారు

# నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఒక్కడే ఒంటరిగా కార్యక్రమం ప్రారంభం....



### ఆర్భాటాలకు దూరంగా సాగిన కార్యక్రమం

### ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించిన కోటంరెడ్డి

### హ్యాట్రిక్ విజయమే లక్ష్యంగా కోటంరెడ్డి అడుగులు

**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్......**హంగు, ఆర్భాటాలు.. పూలమాలలు.. భారీ శబ్దాల డప్పులు... బాణసంచా మోతలు అసలే లేవు... సాదాసీదాగా జనంలో ఒక్కడిగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఒక్కడే ఒంటరిగా కార్యక్రమాన్ని నెల్లూరు రూరల్ పరిధిలోని 36వ డివిజన్ పత్తేఖాన్ పేట రావి చెట్టు సెంటర్ నుంచి శనివారం ప్రారంభించారు. ప్రతి ఒక్కరి వద్దకు వెళ్లి వారిని ఆత్మీయంగా పలకరించి వారి స్థానికంగా ఎదుర్కొంటున్న సమస్యలను అక్కడ పరిస్థితులను ఆయన ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. రావిచెట్టు సెంటర్ నుంచి రైతు బజార్ వరకు అనంతరం రమేష్ రెడ్డి నగర్ లో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఒంటరిగా ఎటువంటి మంది మార్బలం లేకుండా తమ వద్దకు వచ్చి క్షేమ సమాచారాలను అడిగి తెలుసుకోవడంతో అక్కడ స్థానికులు ఆనందోత్సవాలు వ్యక్తం చేస్తూ ఆత్మీయ క్షేమ సమాచారాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి మాట్లాడుతూ 2014, 2019 ఎన్నికల్లో తనను ఆశీర్వదించి ఘనవిజయం సాధించేలా సహాయ సహకారాలు అందించారని 2024 ఎన్నికల్లో కూడా అదే సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక ప్రజలు మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో ఉండి ఎప్పుడూ అందుబాటులో ఉన్న కోటంరెడ్డికి అండగా నిలబడతామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఒక్కడే ఒంటరిగా కార్యక్రమంలో భాగంగా అక్కడ స్థానిక సమస్యలను నమోదు చేసుకున్నారు. రోజు వారి కార్యక్రమాలతో పోలిస్తే ఒక్కడే ఒంటరిగా కార్యక్రమం విభిన్నంగా సాగుతోంది. నెల్లూరు రూరల్ నియోజకవర్గం లో లక్ష మందిని కలుసుకోవాలంటే ఆషామాషీ కాదు అందుకే రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి సతీమణి సుజిత ఉప్పుటూరు గ్రామం నుండి, పెద్దకుమార్తె హైందవి కోడూరుపాడు నుండి, రెండవ కుమార్తె వైష్ణవి దొంతాలి నుంచి నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని నాలుగు వైపుల నుంచి ఒక్కడే ఒంటరిగా కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రజలతో మమేకమవుతున్నారు.

# జగనన్న ఇళ్లను త్వరగా నిర్మించండి: ఎంపీపీ తూమాటి



**చేజర్ల, మేజర్ న్యూస్:**రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేద ప్రజల స్వంతింటి కలను నిజం చేసేందుకు ఏర్పాటు చేస్తున్న జగనన్న కాలనీల్లో మౌళిక వసతుల ఏర్పాటుపై ప్రధానంగా దృష్టి సారిస్తున్నట్లు చేజర్ల మండల పరిషత్ అధ్యక్షుడు తూమాటి విజయభాస్కర్ రెడ్డి అన్నారు. శనివారం చేజర్లలో నిర్మిస్తున్న ఇళ్ల నిర్మాణాలను ఆయన అధికారులు, ప్రజాప్రతినిధులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పేదవాడి జీవితకాల స్వప్నాన్ని నిజం చేసేందుకు నిర్మిస్తున్న ఇళ్ల నిర్మాణాలు పూర్తి నాణ్యత ప్రమాణాలతో నిర్మించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఇళ్లను నిర్మించుకోవాలని సూచించారు. అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ మౌళిక వసతులు ఏర్పాటు చేయాలని, తద్వారా గృహ నిర్మాణ లబ్దిదారులు త్వరగా ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించి పూర్తి చేస్తారని అన్నారు. ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి నియోజకవర్గంలో గృహ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని, ఆయన ఆదేశానుసారం అందరికి నాణ్యమైన ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆవుల వెంకటేశ్వర్లు, వర్క్ ఇన్స్పెక్టర్ నజీర్, నాయుకులు పాల్గొన్నారు.

## తీన్మార్ బ్యాండ్ కు కాకర్ల ఆర్థిక సహాయం



**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు లోని కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయం వద్ద దుత్తలూరు మండలం నరవాడ గ్రామానికి చెందిన 15 ఎస్టి సామాజిక వర్గాల కుటుంబాలకు జీవనోపాధిని కల్పించుకునేందుకై తీన్మార్ బ్యాండ్ కు 50 వేల రూపాయలు తక్షణ ఆర్థిక సహాయంగా ట్రస్ట్ చైర్మన్ కాకర్ల సురేష్ అందజేశారు ఈ సందర్భంగా కాకర్ల సురేష్ లు మాట్లాడుతూ నర్రవాడ గ్రామంలో నివసిస్తున్న ఎస్టి కుటుంబాలకు స్థానిక బిజెపి నాయకులు ఇటీవల గ్యాస్ సిలిండర్లు స్టవులను వారికి అందించేందుకు వారిచే దరఖాస్తులు స్వయంగా దగ్గరుండి చేయించారు అదేవిధంగా వారి చిన్న చిన్న సమస్యలను మాల్యాద్రి నాయుడు పరిష్కరించడం తమ దృష్టికి వచ్చిందని అలాంటి నాయకునితో తాము కూడా కలిసి ఎస్టీ కుటుంబాల జీవనోపాధిని మెరుగుపరిచేందుకు తమ ట్రస్టు ద్వారా ఆర్థిక సహాయం చేయాలని మాల్యాద్రి నాయుడు కోరిక మేరకు చేస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో మన్నెం మధు రెడ్డి తదితరులు ఉన్నారుద

## ఓటర్ల పై ప్రత్యేక దృష్టి సారించండి..

## ఆర్డీఓ మధులత...



**సంగం.మేజర్ న్యూస్.**సంగం తహసిల్దార్ కార్యాలయంలో ఆత్మకూరు ఆర్డీవో మధులత బిఎల్ఓ లతో సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల కమిషన్ ఆదేశాలను బి ఎల్ ఓ లు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. జీరో డోర్ నంబర్లు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.అదేవిధంగా ఒకే ఇంట్లో 10 కంటే ఎక్కువ ఉన్న ఓటర్లు,డెత్ లు,మైగ్రేషన్ ఓటర్లపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. 18 నుండి 21 సంవత్సరం లోపు యువతీ యువకులు నూతన ఓటు నమోదు చేసుకోవాలని కోరారు. అనంతరం తాసిల్దార్ నాగరాజు మాట్లాడుతూ 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఓటర్గ చేరాలని ఆయన పిలుపునిచ్చారు. బిఎల్ఓ లకు తగు సూచనలు సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో,డిప్యూటీ తహసీల్దార్ లు ప్రవీణ్ కుమార్, అశోక్ కుమార్,ఆర్ ఐ రాజ నారాయణ,సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల వర్క్ బుక్స్ తనిఖీచేయాలి.

**ఉదయగిరిమేజర్ న్యూస్.**మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లోని ఉపాధ్యాయులు విద్యార్థుల వర్క్ బుక్సను ప్రతిరోజు తనిఖీచేస్తుండాలని ఎంఈవోలు షేక్ మస్తాన్ వలి, తోట, శ్రీనివాసులు సూచించారు. వారు శనివారం పట్టణంలోని దళిత వాడ, షబ్బీర్ కాలనీ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు వర్కు బుక్స్ వ్రాస్తు న్నారాలేదా పరిశీలించారు. ఆయా సబ్జక్టులు భోదించే ఉపాధ్యాయులు విద్యార్థుల వర్క్ బుక్స్, నోట్ బు క్ ను పరిశీలించి తప్పులను విద్యార్థులకు తెలిపి సరిచేయించడం తోపాటు సమోదుచేయాలన్నారు. ఉపాద్యాయులు సకాలంలో సి లబస్ పూ ర్తి చేయాలన్నారు. ప్రతి విద్యార్థికి క్రమశిక్షణనేర్పాలన్నారు.

# సాగునీటి యాజమాన్యం పై అవగాహన...

### ఏ డి ఏ.డి సుజాత...

### వ్యవసాయ అధికారి.శ్రీహరి..

**సంగం. మేజర్ న్యూస్.** స్వల్ప కాలిక వరి రకాలను సాగు చేసుకోవడం ద్వారా సాగునీటి ఆదా చేయవచ్చని ఏ. డి ఏ. డి. సుజాత పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని జండదిబ్బ కేంద్రం నందు సాగునీటి యాజమాన్యం పై శనివారం రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏ డి ఏ సుజాత మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో స్వల్పకాలిక వరి రకాలు లైన ఎన్ ఎల్ ఆర్ 34449, కే ఎన్ ఏం 1638, ఎన్ ఎల్ ఆర్ 3354 ఆర్ ఎన్ ఆర్ 15048 తదితరా రకాలు సాగు చేసుకోవాలని సూచించారు
వచ్చే నెల 15వ తేదీ లోపు నాట్లు వేసుకుంటే పంట అనుకూలంగా ఉంటుందని తెలిపారు. అదేవిధంగా మండల వ్యవసాయ అధికారి ఏన్. శ్రీహరి



మాట్లాడుతూ, డ్రమ్ సీడర్స్ లేదా వెదజల్లే పద్ధతిలో వేసినట్లయితే పది రోజులు ముందుగానే పంట కోతకు వస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో వి ఏ ఏ రాజేశ్వరి, గ్రామ సర్పంచి శంకరయ్య మరియు రైతులు పాల్గొన్నారు.

# 2025 నాటికి క్షయవ్యాధిరహిత జిల్లాగా తీర్చిదిద్దాలి



### -అడిషనల్ డిఎంహెచ్ ఖాదర్ వలి

**ఉదయగిరిమేజర్ న్యూస్.** 2025 నాటికి జిల్లాను క్షయవ్యాది రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు వైద్య ఆరోగ్య సిబ్బంది తమ వంతు కృషి చేయాలని అడిషనల్ డిఎంహెచ్ మరియు జిల్లా కుష్టు, ఎయిడ్స్, క్షయ వ్యాధుల నియంత్రణాధికారి డాక్టర్ ఖాదర్ వలి పేర్కొన్నారు. ఆయన శనివారం పట్టణం లోని గల్ల పరిక్షాకేంద్రాన్ని తనికిచేసి రికార్డులు పరిశీలించి అక్కడ అందు తున్న సేవలను రో గు లను అడిగితెలుసుకుని సిబ్బందికి సూచన లందిం చారు. ఈ సంద ర్భంగా పలువురు క్షయ వ్యాధి గ్రస్తులకు పౌష్టికాహార కి ట్లను పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ క్షయ వ్యాధి సోకిన వ్యాధి గ్రస్తులు భయపడాల్సిన అవసరం లేదని ఆరోగ్య శాఖ అందించే మందులను క్రమం తప్పకుండా ఆరు నెలలలో పూర్తిగా నయమవు తుందన్నారు. ఉదయగిరి గల్ల పరీక్షా కేంద్రంలో వసతులు బాగున్నాయని రోజువారి గల్ల పరీక్షలను పెంచాలన్నారు. ప్రస్తుతం రోజుకు 10 పరీక్షలు మాత్రమ చేస్తున్నారన్నారు. సిబ్బంది గ్రామాల్లో తిరుగుతూ క్షయవ్యాధిగ్రస్తులను పర్యవే క్షిస్తుండాలన్నారు. గ్రామాల్లో రెండు వారాలకు మించి దగ్గు వున్న వారిని సిబ్బంది గుర్తించి సమీపంలోని గోళ్ల పరీక్షా కేంద్రానికి సిపార్పుచేసి పరీక్షలు నిర్వహిం చాల న్నారు. ఉదయగిరి టిబి యూనిట్, పరిధిలో క్షయవ్యాధి గ్రస్తులు వున్నారని వారందరూ చికిత్స పొందుతున్నారన్నారు. సిబ్బంది బాధ్యత పనిచేస్తుండాలన్నారు. ఈ కార్యకమంలో మండల వైద్యాధికారిణి ఎం. శివకల్పన, ఆరోగ్య భోదకుడు కె.వెంకటసుబ్బయ్య,క్షయ నియంత్రణజిల్లా సీనియర్ సూపరిడెంట్ , విజయ్, సినియర్ సూపర్ట్ సూపర్ వైజర్ మురళీ,పర్యవేక్షకులు భోగ్యం వెంకటేశ్వర్లు, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# కుల గణన సక్రమంగా చేయండి.



### ఎంపీడీఓ లక్ష్మణ్ రావు.

**ముత్తుకూరు నవంబర్ 25( మేజర్ న్యూస్)** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న కుల గణన సర్వే ప్రక్రియను గ్రామ వాలంటీర్లు ప్రభుత్వ అధికారులు సక్రమంగా నిర్వహించాలని ఎంపీడీవో లక్ష్మణ్ రావు అన్నారు. శనివారం తాళ్లపూడి గ్రామ సచివాలయం నందు కుల గణన సర్వే ప్రక్రియ పై గ్రామ వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం జరిగింది. గ్రామ సచివాలయం డిడిఓ రాజేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడారు. కులాన్ని గుర్తించి నమోదు చేసే ప్రక్రియలో ప్రణాళికబద్ధంగా ఉండాలన్నారు. ఉదయాన్నే నివాస గృహాలకు వెళ్లి సర్వే చేస్తే కుటుంబ సభ్యులు అందుబాటులో ఉంటారని ఆయన పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు చెప్పే కులాన్ని కచ్చితంగా విని నమోదు చేయాలన్నారు. ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు

### ఆడుదాం ఆంధ్ర క్రీడలకు రిజిస్ట్రేషన్ చేయాలి.

### మండల స్పెషల్ ఆఫీసర్ ఆనందకుమార్.

**ముత్తుకూరు నవంబర్ 25( మేజర్ న్యూస్)** వచ్చేనెల 15వ తేదీన గ్రామ సచివాలయాలు పరిధిలో జరగనున్న ఆడుదాం ఆంధ్ర క్రీడలకు ఈనెల 27వ తేదీ నుంచి రిజిస్ట్రేషన్ జరగాలని ఆ దిశగా గ్రామ వాలంటీర్లు పనిచేయాలని ఆడదాం ఆంధ్ర మండల స్పెషల్ ఆఫీసర్, జిల్లా చేనేత జౌళి శాఖ అధికారి ఆనందకుమార్ అన్నారు. శనివారం సాయంత్రం తాళ్లపూడి గ్రామ సచివాలయంలో ఆడుదాం ఆంధ్ర అనే కార్యక్రమం పై గ్రామ వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమాన్ని ప్రభుత్వ అధికారులు నిర్వహించారు. ఎంపీడీవో లక్ష్మణ్ రావు, అదనపు విద్యాశాఖ ఉన్నతాధికారి హేమ సుందర్, గ్రామ సచివాలయం డి డి వో రాజేష్, వివిధ జడ్పీ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు



పాల్గొన్నారు. ఆడదాం ఆంధ్ర క్రీడల నిర్వహణ గురించి వ్యాయామ ఉపాధ్యాయులు మాట్లాడారు. ఐదు రకాల క్రీడలు నిర్వహిస్తామన్నారు. గ్రామ సచివాలయాల పరిధిలో గ్రామ వాలంటీర్లు క్రీడ జట్లు ఎంపిక చేసి వారికి క్రీడలు నిర్వహించాలని సూచించారు. ఈ నేపథ్యంలో క్రీడ సామాగ్రి కూడా ప్రభుత్వం పంపిణీ చేస్తుందని వ్యాయామ ఉపాధ్యాయులు పేర్కొన్నారు. 15 సంవత్సరాల పైబడిన పురుష మహిళలు ఈ క్రీడల్లో పాల్గొనే అవకాశం ఉందన్నారు. అదే విధంగా మండల , నియోజకవర్గ స్థాయిలో ఆడదాం ఆంధ్ర క్రీడలు జరుగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు

## అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం..



**సంగం.మేజర్ న్యూస్.** సంగంలోని సాయినగర్,సమీపంలో అయ్యప్ప స్వామి పడి పూజా మహోత్సవం వైభవంగా శనివారంనిర్వహించారు. అయ్యప్ప మాలధారులు స్వామి వారికి18 మెట్లతో ప్రత్యేకంగా మండపం ఏర్పాటు చేసి అయ్యప్ప స్వామిని కొలువుంచారు. అనంతరం అయ్యప్ప మాలదారులు భక్తి శ్రద్ధలతో అయ్యప్ప భజనలు చేశారు. భజనల అనంతరం 18 మెట్లకు కర్పూరాలు వెలిగించి మెట్ల పూజను నిర్వహించారు. అయ్యప్ప భక్తులు ఎక్కువ మంది పాల్గొని అయ్యప్ప శరణం అంటూ శరణ గీతాలు పాడారు. భక్తులు స్వామివారి దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## మత్స్యకారుల అభివృద్ధికి పెద్ద పీట



**విడవలూరు మేజర్ న్యూస్.** రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేని విధంగా మత్స్యకారుల అభివృద్ధికి పెద్ద పీట వేస్తుందని మత్స్యకార కార్పొరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుచ్చం గారి తిరుపతి అన్నారు. ఈ మేరకు శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొన్నేళ్లుగా సమీప రాష్ట్రమైన తమిళనాడు మత్స్యకారులతో తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తాము మత్స్య సంపద పట్టుకునే సమయంలో తమిళనాడుకు చెందిన మత్స్యకారులు తమ తీరంలో అక్రమంగా ప్రవేశించి తమ మత్స్య సంపదను దోచుకులటమే కాకుండా తమపై దాడి చేయడం జరుగుతుందని తెలిపారు దీనికి శాశ్వత పరిష్కారం కనుగొనే దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కోవూరు ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ఆప్కాబ్ చైర్మన్ అనిల్ బాబు ప్రత్యేక దృష్టి ఉంచి నివారణ చర్యలు తీసుకోవడం ఆనందంగా ఉందన్నారు తమిళనాడు రాష్ట్రాలకు చెందిన మత్స్యకారులు మన తీర ప్రాంతంలో ప్రవేశించి మన మత్స్య సంపదను దోచుకెళ్లే సమయంలో మనం వారిని పట్టుకున్నందుకు వీలుగా ప్రత్యేక బోటును ఏర్పాటు చేసినందుకు వారి కృతజ్ఞతలు తెలియజేశారు

### 29న పిడిఎస్యు జిల్లా మహాసభను జయప్రదం చేయండి



**గూడూరు రూరల్, మేజర్ న్యూస్** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యు) ఉమ్మడి నెల్లూరు జిల్లా మహాసభను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు సునీల్ కోరారు. జిల్లా అధ్యక్షులు ఎం సునీల్ మాట్లాడుతూ దేశంలో విద్యారంగం అనేక రకాల సమస్యలతో ఉన్నదన్నారు. జిల్లా మహాసభ గోడ పత్రిక ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గూడూరు డివిజన్ ఇంచార్జ్ పి చరణ్, జిల్లా కమిటీ సభ్యులుఎస్కే వాషిమ్, వినోద్, హరి, జమీర్ , వెంకటేష్, పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలంటూ శాంతియుత నిరసనలు: జన సైనికులు



**నెల్లూరు మేజర్ న్యూస్** సిఐటియు నాయకులు అరెస్టును ఖండిస్తూ వెంటనే నాయకులని విడుదల చేయాలంటూ మున్సిపల్ కార్మికులతో నిరసన నిరసనకు దిగిన జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్మున్సిపల్ కార్పొరేషన్ లో కౌన్సిల్ జరుగుతున్న సందర్భంగా జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాగానే మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తానని మాట ఇచ్చి మడం తిప్పారని.తమ పర్మినెంట్ విషయం ఏం చేశారు మేయరు గా ఎన్నికైనప్పుడు కూడా స్రవంతి కు నిరసన తెలియజేయగా ఆ రోజు కూడా కార్మికులందరికీ పర్మినెంట్ చేయిస్తానని భరోసా ఇచ్చారు.కానీ ఇప్పటివరకు చేసింది లేదు ఉద్యోగాలను పర్మినెంట్ చేస్తానని మాట ఇచ్చిన ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలంటూ నిరసనకు దిగారు.సిఐటియు ఆధ్వర్యంలో నిరసన చేస్తున్న కార్మిక నాయకులను చేసి పోలీస్ స్టేషన్ కి తరలించారు విషయం తెలుసుకున్న జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ కార్మికులకు అండగా న్యాయమైన కోరికలతో శాంతియుతంగా నిరసన చేస్తున్న నాయకుల అరెస్టు చేయడానికి ఖండిస్తూ మున్సిపల్ కార్పొరేషన్ వద్ద కార్మికుల తో బైఠాయించారు మున్సిపల్ కమిషనర్ మరియు మేయర్ వచ్చి మౌలిక వసతులు కల్పించడం చనిపోయిన వారికి పరిహారం ఇవ్వడంలో మీకు న్యాయం చేస్తాం పర్మనెంట్ చేయడం మటుకు మా మా పరిధిలో లేదు ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యకి మేము వివరాలు తెలపగలమే కానీ రాష్ట్రం మొత్తం ఒకే నిర్ణయం జగన్మోహన్ రెడ్డి తీసుకోవాల్సి ఉంది దానికి తగ్గట్టుగా మేము కూడా రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం అందిస్తాము నిరసన విరమించమని కోరారు ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన సిఐటియు నాయకులు శ్రీనివాసులు మద్దతుగా నిలిచిన జనసేన సిపిఐ సిపిఎం నాయకులకు ధన్యవాదాలు తెలిపారు న్యాయమైన తమ కోరికల కోసం పోరాడుతున్న నాయకులను విడుదల చేసేంతవరకు కూడా ఎండని సైతం లెక్క చేయకుండా నిలబడిన కార్మికులకు అభినందనలు తెలుపుతూ.. పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప మన హక్కుల కోసం పోరాటంలో తప్పులేదు మీ ఉద్యోగాల పెర్మనెంట్ విషయంలో అధిష్టానానికి సమాచారం అందిస్తాము జనసేన పార్టీ కూడా మీకు మద్దతుగా నిలుస్తుందని తెలిపారు మాట తిప్పడం మడమ తిప్పడం అలవాటైన ఈ వైసిపి ప్రభుత్వం రానున్న రోజుల్లో కూడా కార్మికులకు చేసేదేమీ లేదు.

మున్సిపల్ కార్మికుల యొక్క విశిష్టతను తెలుసుకొని వారి న్యాయమైన కోరికలు నెరవేర్చే వరకు కూడా మేము అండగా ఉంటామని తెలిపారు.

# రాష్ట్ర అభివృద్ధికే "బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ".



**నాయుడుపేట పట్టణ టిడిపి అధ్యక్షుడు కందల కృష్ణారెడ్డి.**

**నాయుడుపేట (మేజర్ న్యూస్):** సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు ఆదేశానుసారం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు శనివారం నాడు సూళ్లూరుపేట నియోజకవర్గంలోని నాయుడుపేట పట్టణంలో బాబు షూరిటి భవిష్యత్తు గ్యారెంటీ, రచ్చబండ కార్యక్రమం నాయుడుపేట పట్టణంలోని 46వ బూతులో తెలుగుదేశం పార్టీ నాయుడుపేట పట్టణ అధ్యక్షులు కందల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో 46వ బూతు కందుకూరి కిషోర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా నాయుడుపేట పట్టణ అధ్యక్షుడు దండాల కృష్ణారెడ్డి మాట్లాడుతూ గత నాలుగున్నర సంవత్సరాలుగా అరాచక పాలనతో దోపిడీకి గురైన ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం అత్యవసరమని కనుక రాబోయే ఎన్నికల్లో సైకో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి తగిన గుణపాఠం నేర్పాలని కోరారు.

ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ కార్య నిర్వహణ కార్యదర్శి బిరదవాడ నారాయణ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చిరువెళ ప్రకాష్, కొండూరు కృష్ణమూర్తి రాజు, దగ్గోలు సుబ్రహ్మణ్యం, దాసరి సాధికార సమితి రాష్ట్ర మెంబర్ ఇమ్మడిచెట్టి వెంకటేశ్వర్లు, తెలుగు యువత పట్టణ అధ్యక్షులు షేక్ రెహమాన్, షేక్ సులేమాన్, గిండి సోమనాథ్, నాయుడుపేట ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎం చరణ్, మనూరు వెంకటేష్, షేక్ కరిముల్లా, తిరుపతి పార్లమెంట్ మహిళా కార్యనిర్వహక కార్యదర్శి గీతా రెడ్డి, నాయుడుపేట పట్టణ మహిళా అధ్యక్షురాలు హైమావతి, జయప్రకాష్ ,దిలీప్, వెంకి, పద్మమ్మ,లలిత,తుమ్మూరు పద్మమ్మ,కాంతమ్మ, రమణమ్మ,అరుణ,జ్యోతి,రేవతి,ధనలక్ష్మి,బాలమ్మ, నాగమణి, నాగమ్మ,మహాలక్ష్మీ, తేజ, ప్రసాదు, హరి, శివ, రామకృష్ణ, చిరంజీవి,దేవ, మురళి, సురేష్ ,తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు.

# జనసేన - టీడీపీ ఆత్మీయ పలకరింపు

**నెల్లూరు మేజర్ న్యూస్:**నెల్లూరు నగరంలోని తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు మామిడాల మధు ఇంటికి సోమవారం జనసేన జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనుక్రాంత్రెడ్డి , నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్బాబు , రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుందర్రామిరెడ్డి 3 వ డివిజన్ ఇంచార్జ్ శ్రీకాంత్ తదితరులు వెళ్లారు. వారికి మామిడాల మధు ఆత్మీయ స్వాగతం పలికారు. తొలుత శాలువాలతో ఘనంగా సన్మానించారు. జనసేన - టీడీపీ కలయికలో భాగంగా ప్రతిరోజూ టీడీపీ నేతల ఇంటికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలవడం జరుగుతుంది. పలు రాజకీయ అంశాలపై వారు సుదీర్ఘంగా చర్చించారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో జనసేన - టీడీపీ ఉమ్మడి అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించే దిశగా అడుగులు వేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ 3,4 వ డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కట్టా సుధాకర్ రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య



**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కట్టా సుధాకర్ రెడ్డి ఇటీవల ఆపరేషన్ చేసుకుని విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలిసిందే.ఈక్రమంలో మేనకూరు లోని ఆయన నివాసంలో ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అయనను కలిసి పరామర్శించారు.ఈ సందర్భంగా వారి ఇరువురు నియోజకవర్గం లోని పలు అంశాలను చర్చించుకున్నారు. రాబోవు ఎన్నికల్లో అందరం కలసికట్టుగా పనిచేసి నియోజకవర్గంతో పాటుగా రాష్ట్రంలో వైయస్సార్ సిపి ప్రభుత్వాన్ని గెలిపించుకోని మరలా రాష్ట్రానికి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని తిరిగి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని కోరారు. అందుకు నియోజకవర్గంలోని ప్రతి నాయకుడు నన్ను ఆదరించి నా గెలుపుకు పూర్తి సహకారం ఉండాలని ఆయన కోరారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి కోరుకున్నట్లు 175 కి 175 స్థానాలు ఎక్కడ మిస్ కాకుండా ప్రతి నాయకుడు కార్యకర్త అభిమానులు కలిసికట్టుగా పనిచేసే 2024లో జగనన్నను తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకోవలసిన అవసరం ఉందని ఆయన కోరారు. రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలకు ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలను అందిస్తూ ప్రజా శ్రేయస్సు కోరుతున్న మన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి ప్రజలు మంచి మనసుతో ఆశీర్వదించాలని ఆయన ప్రజలను కూడా కోరినారు.

## పడకేసిన పారిశుద్ధ్యం...వ్యాధులతో సావాసం



**వెంకటగిరి మేజర్ న్యూస్** చిన్నపాటి వర్షాలకే వెంకటగిరి పట్టణంలో పారిశుద్ధ్యం అధ్వానంగా మారింది. వెంకటగిరి మున్సిపాలిటీ లోని కొన్ని వార్డులలో పారిశుద్ధ్యం శుభ్రం చేయకపోవడంతో అటు వైపుగా వెళ్తున్న ప్రజలు ముక్కు మూసుకుంటున్నారు. చెత్త కుండీల వద్ద వ్యర్థాలు ఎక్కడికక్కడ పేరుకుపోవడంతో దోమలు వ్యాప్తి పెరిగి పిల్లలు విష జ్వరాల బారిన పడుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెత్త తరలింపులో మున్సిపాలిటీ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, చెత్త తరలింపులో మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యం వ్యవహరిస్తున్న కారణంగానే చిన్న పిల్లల నుంచి పెద్ద వారి వరకు రోగాలతో సావాసం చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని ప్రజలు వాపోతున్నారు. స్థానిక బందెలదొడ్డి వారి వీధి, తోలిమిట్ట, వీధులలో అయితే ఇళ్ల మధ్యలో ఉన్న చెత్త కుండీలను పరిశుభ్రం చేయడం అనేది మున్సిపల్ సిబ్బంది ఎప్పుడో మరిచిపోయారు. మున్సిపల్ సిబ్బందికి గుర్తొస్తే అటువైపు వెళ్లి శుభ్రం చేస్తారు, లేదంటే ఇక అంతే సంగతులు. చెత్త కుండీల వద్ద పేరుకుపోయిన వ్యర్థాలను తినేందుకు పందులు, కుక్కలు వస్తుండం వల్ల ఆ ప్రాంతాలు మరింత అధ్వానంగా తయారవుతున్నాయి. ఎంతసేపు ప్రధాన రోడ్లను శుభ్రం చేసి సామాజిక మాధ్యమాల్లో ఫోటోలు పెడితే సరిపోదని, వీధులలో పారిశుద్ధ్యంపై కూడా మున్సిపల్ కమిషనర్ ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.ఇటీవల కాలంలో పట్టణంలో కుక్కలు ఎక్కువగా సంచారిస్తున్నాయి అలాగే పలువురిపై దాడి చేసిన ఘటనలు కూడా ఉన్నాయ్.ఇకనైనా మునిసిపల్ అధికారులు శుభ్రత పై చొరవ చూపాలని ప్రజలు కోరుతున్నారు.